## క్లుప్తంగా

### సిమెంట్ రోడ్డు ప్రారంభం



**మాచర్ల:** సిమెంట్‌ను రోడ్డును రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కేసీపీ అతిథి గృహం నుంచి రూప్‌లైనుకు వెళ్లే రహదారిని రూ. 2 కోట్లతో నిర్మించారు. మంత్రి మాట్లాడుతూ పట్టణం, రూరల్ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు టీడీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సొసైటీ కాలనీలో రూ.56.33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించగా, మరో రూ.23 లక్షలతో నిర్మించనున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్ పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి:** మండలంలోని రచ్చమల్లపాడు గ్రామానికి 2.50 కిలోమీటర్లు తారురోడ్డు నిర్మించేందుకు రూ 1.36 కోట్లతో చేపట్టనున్న పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధనరెడ్డి అన్నారు. భూమి పూజ, శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

### 31న ఉద్దంసింగ్ వర్ధంతి సభ



**పిడుగురాళ్ల:** ప్రముఖ విప్లవకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఉద్దం సింగ్ వర్ధంతి ఈనెల 31వ తేదీ గుంటూరులో నిర్వహించనున్నట్లు పీడీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె. శ్రీనివాసరావు తెలిపారు. కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలియాన్ వాలా బాగ్ నరమేధానికి కారణమైన బ్రిటిష్ అధికారిని లండన్‌లో కాల్చి చంపిన ఉద్దం సింగ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో అద్భుతమైన పాత్ర పోషించారని, ఆయన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర సీనియర్ నేత వై. వెంకటేశ్వరరావు, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి ఓర్సు కృష్ణ, ఆర్టీ కుమార్, ఎంఎంఆర్పీస్ నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉద్యోగ కల్పన

**క్రోసూరు:** నిరుద్యోగ నిర్మూలన కోసం డిపార్ట్‌మంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ క్రోసూరు ప్రభు త్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కలిప్తున్న ట్లు జిల్లా నైపుణ్యాధికారి తమ్మాజీరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ వరకు పాలిటెక్నిక్ కళాశాలలో దరఖాస్తు అందజేయవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు అంజిరెడ్డి 7779858789ను సంప్రదించాలని కోరారు.

### వైభవంగా అయోధ్యస్వామి ఆరాధన మహోత్సవం

**పెదకూరపాడు:** మండల పరిధిలోని 75 త్యాళ్లూరు గ్రామంలో అవధూత అయోధ్య స్వామి 20వ ఆరాధన మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, అయోధ్యస్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకాలు, రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో మంగళవాయిద్యాలతో నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక గురువులచే అయోధ్యస్వామి జీవిత చరిత్ర సత్సంగం, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, భజన నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తుల పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. 75 త్యాళ్లూరు జిల్లా పరిషత్ హైస్కూలు ఎన్‌సీసీ విద్యార్థులు సేవలందించారు. అయోధ్యస్వామి ఆశ్రమ నిర్వాహకులు విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

### కేజీబీవీని సందర్శించిన ప్రత్యేకాధికారి

**క్రోసూరు:** క్రోసూరులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి కె.శ్రీనివాసరావు, ఎంపీడీవో జి.రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలేమైనా ఉన్నాయా.. చదువు ఎలా ఉంద ని అడిగి తెలుసుకున్నారు. అన్ని సబ్జెక్టుల బోధన జరుగుతుందా.. సరిపడా ఉపాధ్యాయులున్నారా.. అని ఆరా తీశారు. పాఠశాల సిబ్బంది, ఏఎన్ఎంతో మాట్లాడారు. పాఠశాలలో భోజనాల తీ రును చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ ఇందిరాప్రియదర్శిని, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణమాస పూజలు ప్రారంభం

**దాచేపల్లి:** శ్రావణమాసం సందర్భంగా దాచేపల్లిలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు. ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాశెట్టి బుజ్జి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**రెంటచింతల మండలంలో...**

**రెంటచింతల:** శ్రావణ మాస సందడి ప్రారంభమైంది. తొలి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలలో అమ్మవార్ల ఆలయాలలో మహిళలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రధాన అర్చకులు శ్రిష్టి శ్రీనివాసశర్మ, చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అర్చకులు ఓరుగంటి మారుతి శర్మ, బాలవికాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సమీపంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో అర్చకులు అనీల్ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

**శ్రావణ మాస ప్రత్యేక అలంకరణలు**

**పిడుగురాళ్ల:** పిడుగురాళ్ల పట్టణంలోని పలు దేవాయాల్లో అమ్మవారులను శ్రావణ మాసం ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. శ్రావణ మాసం మొదటి శుక్రవారం కావటంతో గంగమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు. అదేవింగా భావనీనగర్‌లోని కనక దుర్గమ్మ అమ్మవారిని శాకాంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారులను దర్శించుకొని ప్రత్యేక తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



దాచేపల్లిలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు (ఇన్‌సెట్లో ) ప్రత్యేక అలంకారణలో అమ్మవారు



శాకాంబరి దేవిగా భక్తులకు దర్శనమిస్తున్న కనక దుర్గమ్మ



రెంటచింతలలో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం



ప్రత్యేక అలంకరణలో గంగమ్మ తల్లి

## మాదకద్రవ్యాలతో అప్రమత్తంగా ఉండాలి

**దాచేపల్లి:** డ్రగ్స్ వాడకం ప్రమాదకరమని, డ్రగ్స్ బారినపడి వ్యసనాలకు గురి కావద్దని ఎస్ఐ జి.పాపారావు కోరారు. మండల పరిధిలోని గామాలపాడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అనే అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో యువత మాదక ద్రవ్యాల హానికర ప్రభావాలపై అవగాహన కల్పించడంతో పాటుగా వారిని మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడం లక్ష్యంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పాపారావు మాట్లాడుతూ.. యువతను సరైన మార్గంలో నడిపించడానికి, సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించడానికి అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. డ్రగ్స్ వాడకం అత్యంత ప్రమాదకరమని, ఈ విషయంపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ పాపారావు

### సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**పిడుగురాళ్ల:** పలు అభివృద్ధి కార్యక్రమాలలో శుక్రవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు పాల్గొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ సమీపంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

# వరుస చోరీలు.. ఆందోళనలో రైతులు

- దొంగతనాలకు గురవుతున్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు
- పగలగొట్టి అందులో ఉండే విలువైన కాపర్, ఆయిల్ అపహరణ
- రాత్రి సమయంలో పొలాల్లో కాపలా కాస్తున్న వైనం

**అచ్చంపేట:** ఇటీవల మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు ఎక్కువయ్యాయి. ప్రకృతి వైపరీత్యాలతో సతమతమవుతున్న రైతులు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్నారు. మండలంలో సుమారు 10 వేల మందికి పైగా రైతులుండగా అందులో సగానికి పైగా వర్షాధారంగా పంటలు పండిస్తారు. మరికొందరు బోర్ల నుంచి విద్యుత్ మోటార్ల ద్వారా పంటలు పండిస్తారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పత్తి పంట ఎక్కువగా వేశారు. వర్షాలు లేక సతమతమయిన రైతులకు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఊరట నిచ్చాయి. వర్షాలు లేకపోతే రైతులు వ్యవసాయ బోర్లు, బావులు, కాలువల నుంచి విద్యుత్ మోటార్ల ద్వారా సాగు నీటిని పంటలకు పెట్టుకునేవారు. అలా పెట్టుకోవాలంటే మోటార్లు పని చేయాలి, మోటార్లు పని చేయాలంటే ట్రాన్స్‌ఫార్మర్లు కావాలి.

**ఫిర్యాదు చేసినా లేని ఉపయోగం**

రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై విద్యుత్ కనక్షెన్లు ఇస్తుంది. ఐదుగురు, ముగ్గురు రైతులకు కలిపి ఒక 25 కేవీ, 16 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు బిగిస్తారు. దీని ఖరీదు సుమారు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఉంటుంది. కొంతమంది దుండుగలు పొలాల్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి విలువైన కాపర్ వైరు, ఆయిల్ అపహరించుకుపోతున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై అవగాహన ఉన్నవారే చోరీలకు పాల్పడుతున్నారని రైతులు భావిస్తున్నారు. విద్యుత్ శాఖకు, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఏ మాత్రం ఉపయోగం ఉండటం లేదని రైతులు వాపోతున్నారు.

**కాపలా కాయాల్సిన పరిస్థితి**

ఇటీవల కాలంలో చింతపల్లి, చెరుకుంపాలెం, గ్రంధశిరి, పెదపాలెం, కోగంటివారిపాలెం గ్రామాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీలకు గురయ్యాయి. గత నెల 27న కోగంటివారిపాలెంలో తేళ్లూరి కోటి రెడ్డి, పిండి కొండలు, గుడిశా చిననర్సిరెడ్డి, మర్యాద కృష్ణారెడ్డి, బోనం నాగిరెడ్డిల 25 కేవీ వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్ వైరు, ఆయిల్ అపహరించుకుపోయారు. రైతులు విద్యుత్ శాఖకు, అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇది జరిగి సుమారు నెల రోజులు కావస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఇలాగే గ్రంధశిరి, పెదపాలెం, చెరుకుంపాలెం, కొత్తపల్లి గ్రామాలలో కూడా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరిగాయి. రైతులు రాత్రి సమయంలో పొలాల్లో కాపలా కాయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలను అరికట్టాలని కోరుతున్నారు.



కోగంటివారిపాలెం దుండుగులు ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్

### కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలి



నేను కోగంటివారిపాలెంలో నాలుగు ఎకరాలలో పత్తి పంట వేశా. నా పక్క పొలాల్లో మరో నలుగురు రైతులు కూడా పత్తి వేశారు. మా అందరికి కలిపి ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు. జూన్ 27న పొలంలో దిమ్మెపై అమర్చిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి అందులో ఉండే కాపర్, ఆయిల్ అపహరించుకుపోయారు. పోలీస్ స్టేషన్‌లో, విద్యుత్ శాఖకు ఫిర్యాదు చేశాం. ఇంతవరకు దుండుగల జాడలేదు. వర్షాలు పడకపోతే పంట మొత్తం ఎండిపోయేది. సాధ్యమైనంత త్వరగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలి.

– బోనం నాగిరెడ్డి, సర్పంచ్, కోగంటివారిపాలెం

### సమయం పడుతుంది

ఈ మధ్యకాలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు జరుగుతున్నాయి. రైతుల ఫిరాద్యుల మేరకు మేము కూడా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. అయితే చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించడానికి కొంత సమయం పడుతుంది. అప్పటి వరకు రైతులు ఓపిక పట్టాలి.

– శివకోటిరెడ్డి, ఏఈ, విద్యుత్ శాఖ, అచ్చంపేట

## మిర్చిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ నగేష్**

**సత్తెనపల్లి:** మిర్చి నారుమడుల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ నగేష్ అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల రైతు సేవా కేంద్రంలో శుక్రవారం సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా మిరప నారు పెంపకంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ నగేష్ ధూళిపాళ్ల, కంకణాలపల్లి గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించి న ర్సరీ యజమానులకు మిర్చిలో మేలైన యాజమా న్య పద్ధతుల గురించి వివరించారు. విత్తన శుద్ధి కొ రకు సెంటు నారుమడికి 1.5 కిలోల భాస్వరం, కిలో వేప పిండి, 80గ్రాముల పిప్రోనిల్ ఉపయోగించాలన్నారు. ఉద్యాన అధికారి ఎస్.సురేష్ మా ట్లాడుతూ నర్సరీ చట్టం-2010పై అవగాహన కల్పించారు. నర్సరీలకు లైసెన్స్ కలిగి ఉండాలని, నర్సరీ చట్టాన్ని అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీఎం ఫసల్ బీమా యోజన కింద మిరపకు ఎకరానికి రూ.360 ప్రీమియం చెల్లిస్తే రూ.90 వేల వరకు కవరేజ్ వర్తిస్తుందన్నారు. డిజిటల్ గ్రీన్ జిల్లా కో ఆర్డినేటర్ మస్తాన్‌వలి ఫార్మర్ చాట్ అప్లికేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ స్టాఫ్ పి.గోపి, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కంచేటి సుబ్బారావు పాల్గొన్నారు.



మిరప నారు నర్సరీలను పరిశీలిస్తున్న దృశ్యం

## నిత్యావసరాల పంపిణీని తనిఖీ చేయాలి

**ముప్పాళ్ల:** మండలంలోని అన్ని గ్రామాల్లోను జరిగే నిత్యావసరాల పంపిణీ ప్రక్రియను ఆయా గ్రామ వీఆర్వోలు తనిఖీ చేయాలని తహసీల్దార్ కె.నగేష్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఉదయం 7.30గంటల కల్లా సంబంధిత గ్రామాల్లో ని త్యావసర సరుకుల పంపిణీలో భాగంగా 65 సంవత్సరాల పైబడిన వారికి, వికలాంగులకు డోర్ డెలివరీ ప్రక్రియను పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు.

## సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుకోవచ్చు..

**కో ఆర్డినేటర్ శివకుమారి**

**రెంటచింతల:** సేంద్రియ ఎరువులైన పచ్చిరొట్ట పంటలు పిల్లిపెసర, జీలుగ, జనుము పంటలను వేసి భూమిలో కలియదున్ని రైతులు భూసారాన్ని పెంచుకోవచ్చని జిల్లా శిక్షణ కో ఆర్డినేటర్ ఎం.శివకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం నరసరావుపేట ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు పలు రకాల పంటలను సాగుచేసే సమయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ, జీవన ఎరువుల వాడకం వలన ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలతో పంటలను సాగుచేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి అమలు చేయాలని అప్పుడే అధిక దిగుబడులను సాధించవచ్చునని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి కె.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పొలం పిలుస్తోంది ఆవశ్యకతను వివరించి పొలాలను సందర్శించడం వలన సమస్యలన తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

**సేంద్రియ సాగుపై దృష్టి పెట్టాలి**

**మాచర్ల:** రైతులు సేంద్రియ సాగుపై దృష్టి పెట్టాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి ఎం. అరుణ పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. సూక్ష్మ పోషకాలు మొక్కలకు అందడంతోపాటు, నేల భూసారాన్ని మార్చి ఎండు తెగులు రాకుండా ఉంటుందని చెప్పారు. ఏఓ డి.పాపకుమారి మాట్లాడుతూ పత్తి పంటలో జొన్న, మొక్కజొన్న పైర్లు వరుసలో నాటుకోవాలని కోరారు. చీడపీడలు దరి చేరవన్నారు. మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎం.మార్కెండేయులు, జి.ప్రతాప్‌కుమార్, అంజినాయక్ పాల్గొన్నారు.



రెంటచింతలలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి అరుణ

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించండి

**రెంటచింతల:** విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అఖిలపక్షం సమావేశం పిలుపునిచ్చింది. స్థానిక సీపీఐ కార్యాలయంలో అఖిలపక్షం సమావేశం శుక్రవారం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ఆగస్టు 5న విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ముందు తలపెట్టిన నిరసన కార్యక్రమంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, వివిధ సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. ఎంసీపీఐ డివిజన్ కార్యదర్శి ఎం.నాగేశ్వరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు, సీపీఎం మండల కార్యదర్శి తిక్కా నాగేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ మండల కన్వీనర్ పి.సత్తయ్య, ఎంఎస్‌పీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు మాదిగ, నాపరాయి కార్మిక సంఘం అధ్యక్షులు మామిగి పెద శామ్యూల్, ఏరువాక రైతుకూలీ సంఘం అధ్యక్షులు కె. హనుమంతరావు, ఎమ్మార్పీస్ యువసేన అధ్యక్షులు డేగల జక్రయ్య మాదిగ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## లైసెన్స్ ఉన్న డీలర్ వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

**సత్తెనపల్లి సబ్ డివిజన్ ఏడీఏ రవిబాబు**

**సత్తెనపల్లి:** ప్రతి రైతు కూడా లైసెన్స్ ఉన్న డీలర్ నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సత్తెనపల్లి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బోయపాటి రవిబాబు అన్నారు. పట్టణంలోని పలు విత్తన దుకాణాలలో శుక్రవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో షాపులో విత్తనాలు కొనుగోలు చేసే రైతులను ఆయన విచారించగా వారు విత్తన కొనుగోలు బిల్లు పొందామన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ రవిబాబు మాట్లాడుతూ బిల్లు పైన విత్తన రకం, లాట్ నెంబర్ సరిగా ఉన్నదో లేదో సరి చూసుకోవాలన్నారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన డీలర్లు కూడా అధీకృత కంపెనీ వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల పరిధిలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కంపెనీ పేరు లేనటువంటి విడి విడి ప్యాకెట్‌లలో విత్తనాలు అమ్మకాలు జరుపుతున్నట్లయితే అటువంటి వ్యక్తుల వద్ద నుండి విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు. అటువంటి వ్యక్తుల సమాచారం వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. ఆయనతో పాటు మండల వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.



దుకాణంలో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ

## విద్యార్థుల పురోగతిపై పర్యవేక్షణ అవసరం

**నకరికల్లు:** విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ అవసరమని ప్రత్యేకాధికారి ఝాన్సీరాణి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని దేచవరం గ్రామంలో ఆదర్శ పాఠశాలను శుక్రవారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. హాస్టల్ వసతులు, అందిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పేరంట్స్ కమిటీ సమావేశంలో తల్లిదండ్రులతో మాట్లాడాలని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలకు కావలసిన వసతులను ప్రిన్సిపాల్ కె.వేళాంగిణి మేరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలకు సమీపంలో చిలకలూరిపేట మేజర్ పై వంతెన శిథిలావస్థకు చేరుకుందని మరమ్మతులు చేసే వరకు విద్యార్థుల బస్సును చల్లగుండ్ల మీదుగా నడపాలని, మౌలికవసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రత్యేకాధికారి ఝాన్సీరాణిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్, సీసీ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

**గిరిజన పాఠశాలలో తనిఖీలు**

స్థానిక గిరిజన కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకాధికారి ఝాన్సీరాణి తనిఖీలు చేపట్టారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీడీవో జి.కాశయ్య, ఉపాధ్యాయులు భీకూనాయక్, వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ప్రసాద్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



దేచవరంలోని ఆదర్శ పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న ప్రత్యేకాధికారి ఝాన్సీరాణి

## పశు సంవర్ధక శాఖ 'బ్లాంకెట్' సర్వే

**నకరికల్లు:** పశు సంవర్ధక శాఖ ద్వారా చేపడుతున్న బ్లాంకెట్ సర్వేతో పాడి రైతులకు సంక్షేమ లబ్ధి చేకూరుతుందని వెటర్నరీ ఏడీ డాక్టర్ బి.వెంకటేశ్వర్లునాయక్ తెలిపారు. ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 15 వరకు నిర్వహించనున్న ఈ సర్వే ను శుక్రవారం నకరికల్లులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులు చదువుకున్నారా...? డ్వాక్రా గ్రూపుల్లో ఉ న్నారా... కుటుంబ వార్షిక ఆదాయం, పశు పోష ణ ద్వారా ఆదాయం, పశుపోషణకు బ్యాంకుల ద్వారా రుణాలు పొందారా, రుణం తీసుకుమే సమయంలో ఏమైనా తనఖా పెట్టారా, పశు వై ద్యంలో భాగంగా పశువులకు కృత్రిమ గర్భధా రణ చేయిస్తున్నారా, పెయ్యదూడలు మాత్రమే పుట్టే ఇంజక్షన్‌లు చేయించారా తదితర వివరాలు సేకరించి జాబితా సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేది క పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సి బ్బంది సాయి పరమహంస,విజయ్,సైదా,మహి శా రైతులు వెంకటరమణ, అరుణ పాల్గొన్నారు.



## రామలింగేశ్వరాలయ నిర్వహణలో నిర్లక్ష్యం

**అమరావతి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అమరావతి రామలింగేశ్వరస్వామి ఆలయ నిర్వహణలో దేవాలయ ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరించి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవదాయ శాఖ నిర్లక్ష్య ధోరణితో దేవాలయంలో స్వామి వారికి నామమాత్ర పూజలు జరిపిస్తూ ఆలయ ప్రాంగణ పరిశుభ్రతను కూడా పట్టించుకోకపోవటంతో చెత్తచెదారాలు పేరుకుపోయాయన్నారు. ఆలయం ముందు దుకాణసముదాయానికి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ప్రచారం చేసి తన అనారోగ్య కారణంతో వాయిదా వేసిన వేలం పాటలు ఇంతవరకు పెట్టకపోవటంపై పలు అనుమనాలు ఉన్నాయన్నారు. గతంలో లీజుదారులు మాంసాహారం విక్రయిస్తున్నారని, అయినా కార్యనిర్వహణాధికారి పట్టించుకోలేదన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆలయ ఈవోకు ఫిర్యాదు చేసినా మాటలతో కాలయాపన చేస్తున్నారన్నారు. స్వామి వారికి పూజా కైంకార్యాలు సరిగా జరపకుండా జీతాల కోసమే పనిచేస్తున్నారన్నారు. హిందూ సంప్రదాయం పట్ల నిర్లక్ష్య ధోరణిని దైవ ద్రోహానికి పాల్పడినట్టుగా భక్తులు భావిస్తున్నారన్నారు. హిందూ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.